విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఏప్రిల్ 2025

139వ మేడేకు సిద్ధం కండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-డోన్ : ఎనిమిది గంటల పని విధానం సాధన కోసం అణచివేత బానిస విముక్తి కోసం 1886 మే 1వ తేదీన నాడు కార్మికులు కార్మిక నాయకులు రక్తం చిందించి ప్రాణం త్యాగం చేసి పోరాటంలో ఒరిగిన త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకొని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని 139వ మే దేను ఒక పండగ వాతావరణంలో కార్మికుల ఐక్యతను చాటాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణ, ఏఐటియుసి డోన్ నియోజకవర్గం కార్యదర్శి జి.అబ్బాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయములో ఆటో రంగం నాయకులు ఎస్.అన్వర్ అధ్యక్షతన ఏఐటియుసి డోన్ మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పి.సుంకయ్య, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పది సంవత్సరాల కాలంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించి కార్మిక హక్కులను హరించి వేయడం అన్యాయమని ఆగ్రహించారు.అంతేకాక దేశానికి సంపద సృష్టిస్తున్న కార్మిక శ్రమదోపిడికి పాల్పడి కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడానికి పరిమితమైనరని వారన్నారు. ప్రభుత్వలకు ఆదాయ వనరుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధానంగా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు విశాఖ ఉక్కు, రక్షణ రంగం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలను విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరం కావస్తున్న స్కీం వర్కర్లకు, మున్సిపల్, మెడికల్ కాంటాక్ట్ కార్మికులకు, జీతాలు పెంచకుండా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారి విమర్శించారు అసంఘటిత రంగ కార్మికులకు ఆటో హమాలీ స్ట్రీట్ వండర్స్ వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని ఆశ,అంగన్వాడి వర్కర్స్‌కు వేతనాలు పెంచుతామని మోసం చేశారని వారు ఆగ్రహించారు. మే డే సందర్భంగా ప్రభుత్వాలకు బుద్ధి వచ్చే విధంగా కార్మికులంతా ఐక్యమై పోరాటం చేసి హక్కులు సాధించుకోవాలని కోరారు. కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మే 5వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన దినం పాటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, హమాలీ యూనియన్ నాయకులు భాస్కర్, సుంకన్న, కొండన్న, రామాంజనేయులు, అయ్యన్న, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు,కటార్ కొండ భాష, స్కూటర్ మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఈ నెల 26, 27, 28న కడప నగరంలో జరిగే రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ పిలుపు నిచ్చారు. నంద్యాల పట్టణం సంజీవనగర్ నందు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను జిల్లా నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ విద్యారంగం సంక్షోభంలో ఉందని, శాస్త్రీయత లోపించి అశాస్త్రీయ భావాలతో విద్యార్థుల మెదడు విచ్ఛిన్నమయ్యే విధంగా విద్యా వ్యవస్థను పాలకులు కాషాయీకరణతో ప్రేరేపిస్తున్నారన్నారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణ తరగతుల్లో వివిధ రంగాల్లో ఉన్న ప్రొఫెసర్ల చేత, మేధావులతో రాజకీయ అభ్యున్నత విద్య, సామాజిక, వైద్య రంగ అంశాలకు సంబంధించి శిక్షణ పొంది శాస్త్రీయమైన ఆలోచనతో విద్యారంగ సమస్యల పైన భవిష్యత్తు కార్యాచరణతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, ప్రవీణ్, మల్లి, రాజేష్, మహేష్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

విశాలాంధ్ర - చాగలమర్రి: మండల కేంద్రంలోని ముత్యాల పాడు బస్టాండులో శనివారం సాయంత్రం విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీ కొనడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. లోడుతో వెళుతున్న లారీ బస్టాండు సమీపంలో ఇనుప విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరా ఉంటే తీగల వల్ల భారీ నష్టం జరిగేదని స్థానికులు అంటున్నారు.

మద్యపానానికి దూరంగా ఉండండి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మద్యపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోవెలకుంట్ల ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ సందీప్ యాదవ్ సూచించారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర పాలిమర్స్ ఫ్యాక్టరీ, ఫోచా కోల్డ్ స్టోరేజ్, ఆవరణలో పని చేస్తున్న హమాలీలకు మద్యపానం వల్ల కలిగే దుష్ప్రభావం గురించి వివరించారు. మద్యానికి దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని వారికి చూచించారు. ఎక్సైజ్ ఎస్సై ప్రవీణ్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మిరెడ్డి, కానిస్టేబుల్ రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఫెయిల్ అయ్యానని ఆత్మహత్య

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్: మండల కేంద్రంలోని వివర్స్ కాలనీలో జాలే మస్తాన్ ఇంటర్ ఫస్టియర్‌లో ఫెయిల్ అయ్యానని ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, విచారణల జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

కస్తూర్బా బాలికలకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - ప్యాపిలి: పట్టణంలో శనివారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలకు విద్యాలయం నందు ఏకలవ్య సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు, చిత్ర లేఖనం, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ ఎరుకల సంఘం అధ్యక్షురాలు మనోరమ, పాఠశాల అధ్యాపకురాలు ప్రియాంక వీరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితచరిత్ర అతను సాధించిన విజయాల గురించి తెలిపారు. సంస్థ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమ దృష్టికి ఏవైనా వస్తే తమ వంతు సహకారం ఉంటుందని వారన్నారు. ఏకలవ్య సేవా సమితి సభ్యులు, శేషాద్రి, శ్రీనివాసులు, శేఖర్, మహేంద్ర, బాలకృష్ణ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇంటర్‌లో టాపర్‌గా రెహన

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరం 67శాతం మార్కులతో, రెండవ సంవత్సరం 74 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నళిని అన్నారు. ఇంటర్ రెండవ సంవత్సరము బైపీసీ లో రెహన 936 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని, ఎంపీసీ విద్యార్థిని హరిణి 900 మార్కులతో, సీఈసీలో మహేశ్వరి 798 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో అల్తాఫ్‌లో 450 మార్కులతో ప్రథమ స్థానంలో, బైపీసీలో భవిత 413 మార్కులతో, సీఈసీలో కళ్యాణి 442 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

రావూస్ విద్యార్థుల విజయ దుందుంబీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: వెలువడిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో రావూస్ విద్యార్థులు ఎంపిసి, బైపిసి గ్రూపులలో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించి జిల్లాకే వన్నె తెచ్చారని కళాశాల చైర్మెన్ ఎఎంవి అప్పారావు, డైరెక్టర్ ఎ.మోనిచంద్ర తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో ఆకుల మంజులత 1000 మార్కులకు గాను 991 మార్కులు, ఎంపిసి విభాగములో చాకలి రవితేజ 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసిలో జెవి మనోహర్ 440 మార్కులకు గాను 436 మార్కులు, జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకుగాను ఐ.సుల్తానా 464 మార్కులు, వి.సాయి ఉషశ్రీ 464 మార్కులతో టాపర్‌గా నిలిచారు. సీనియర్ బైపిసిలో 1000కి 991 మార్కులతో పాటు 980 పైన నంద్యాలలో అత్యధికంగా ముగ్గురు సాధించారు.

అమ్మవారికి సహస్ర దీప అలంకరణ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఉయ్యాల సేవ సహస్రదీప అలంకరణ సేవ ఆలయ పండితులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, ఈవో కామేశ్వరమ్మ ఆలయ సిబ్బంది రామ్మోహన్, నాగేశ్వరరావు, మణికంఠ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల నందు ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు విజయకేతనం ఎగరేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కళాశాల ఫస్ట్ హెచ్ ఈ సి ఉర్దూ మీడియం ఎం.ఫర్హానా తబస్సుమ్ 456/500, మొదటి సంవత్సరం హెచ్ఈసి ఇంగ్లీష్ మీడియం జి.అమృత 418/500, ఉమావతి ఎంపిహెచ్ డబ్ల్యు 475/500, సానియా సిఎస్ఈ 478/500, నాగ శ్వేత 409/440, ఇంటర్ రెండో సంవత్సరం కళాశాల ఫస్ట్ తబ్రిన్ ఎంపిహెచ్‌డబ్ల్యు 968/1000, కె.రాణి సిఎస్ఈ 957/1000, ఫర్హాన హెచ్ఈసీ 914/1000, షాహినా బైపిసి 870/1000, సిరివెన్నెల సీఈసీ 836/1000, సాధించారని కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. స్థానిక కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయ కళాశాల యందు బైపీసీ గ్రూపు 2024 - 2025లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాలలో 85శాతం, సెకండియర్ ఫలితాలలో వందశాతం ఫలితాలతో ఘనవిజయం సాధించారు. సెకండియర్ 16 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్ నందు ఎం.మౌనిక 408/440 మార్కులతో మొదటి స్థానములో నిలిచింది. మంచి ఫలితాలు సాధించిన విద్యాయులని అభినందించారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షునిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త

మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కండె శ్యాం సుందర్ లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి, జిల్లా మాజీ అధ్యక్షులు భవనాశి మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్,

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. నంద్యాల పట్టణం పొట్టి శ్రీరాములు వీధిలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్, ఉమ్మడిజిల్లాల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగ సత్యనారాయణ నూతన అధ్యక్షుడిగా బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయ, మైనార్టీ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ శేఖర్, బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, నెరవాటి సత్యనారాయణ, శీనయ్య, కండె ఆనంద్, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్త మంచి సేవా భావం కలవాడని, అందరికీ ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని, ఆయనకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు బింగుమళ్ల శ్యాం సుందర్ గుప్త మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం ప్రధాన అంశంగా తీసుకుంటానని, చిన్న పెద్ద తేడా లేకుండా ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని తెలిపారు.

మద్యపానంపై హమాలీ కార్మికులకు అవగాహన

విశాలాంధ్ర - నందికొట్కూరు: జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.రవి కుమార్ సూచనల మేరకు మద్యపానంపైన హమాలీలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శనివారం నందికొట్కూరు పట్టణంలోని భారతి గోడౌన్‌లో పని చేస్తున్న హమాలీలకు పట్టణ మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు జప్రూళ్ల, శ్రీనివాసులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రజ్ఞ విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ప్రజ్ఞ విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయభేరి మోగించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఆళ్లగడ్డ తాలూకా స్థాయిలో శ్వేత 464/470 మార్కులతో ప్రథమ స్థానంలో, రాజశేఖరరెడ్డి 463/470, సులోచన 463/470 మార్కులతో ద్వితీయ స్థానంలో, జస్విత 462/470 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. జూనియర్ బైపిసి విభాగంలో శంషీంషాద్ భాను 424/440 ప్రథమ స్థానంలో, జి.హేమగంగ 421/440 ద్వితీయ స్థానంలో, కె.రీహనా మున్ని 416/440 తృతీయ స్థానంలో నిలిచారు. సీఈసీ విభాగం నందు డి.పావన తేజ 432/500 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, ఆర్.పావని 424/500 ద్వితీయ స్థానంలో, ఎస్.ఓబులేసు 411/500 తృతీయ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మౌలిక 984/1000, సి.వైష్ణవి984/1000, ప్రథమ స్థానంలో నిలిచారు. సత్య సాహితి 965/1000 ద్వితీయ స్థానంలో, భవిత 962 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో సాదియా 971/1000 ప్రథమ స్థానంలో, సమీరా 945/1000, భూమిక 945/1000 ద్వితీయ స్థానంలో నిలిచారు. నాగ ధనుష్ 938/1000 తృతీయ స్థానంలో నిలిచారు. సీఈసీ విభాగం నందు మధుమణి 920/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. శనివారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అలాగే అధ్యాపకులను ప్రజ్ఞా విద్యాసంస్థల అధినేతలు ప్రజ్ఞా నరసింహారెడ్డి, హేమలత రెడ్డి లు అభినందించారు.

మంత్రిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను నూతనంగా ఎన్నికైన నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ హుస్సేన్ బాష మర్యాద పూర్వకంగా తన బృందంతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముందుగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన అడ్వకేట్ హుస్సేన్ భాషాకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా టిడిపి పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, నందం బాబురావు, అడ్వకేట్ పీడిహెచ్ బాబు, ఇసాక్, మురళి, సాయిరాం, బాలస్వామి, ప్రసాద్ రెడ్డి, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేవీ సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పట్టణానికి చెందిన కేవీ సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ సీనియర్ ఎంపీసీలో జ్యోతి 985 మార్కులు సాధించి తాలూకాలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో రాజేశ్వరి విద్యార్థిని 973 మార్కులు సాధించి తాలూకాలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. సీనియర్ సిఈసి విభాగంలో ధరణి అనే విద్యార్థిని 936 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో అజీజ్ అనే విద్యార్థి 458 మార్కులు సాధించాడన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో జగదీశ్వరి అనే విద్యార్థిని 393 మార్కులు సాధించారన్నారు. జూనియర్ సీఈసీ విభాగంలో మహబూబ్ బి అనే విద్యార్థిని 414 మార్కులు సాధించారన్నారు. తాలూకాలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి అభినందించారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ఇంటర్ ఫలితా లను ప్రభుత్వం శని వారం విడుదల చేసింది. ఫలితా లలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. కేజీబీవీ విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులై ఆదర్శంగా నిలిచారు. ప్రవేట్ కళాశా లలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలకు చెందిన ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు పాటు ఉత్తీర్ణత శాతం సాధించి విజయ బేరి మోగించారు.ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో మంచి ఫలితాలను ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సాధించడంతో హర్షం వ్యక్తం అవుతున్నది. ఏపీ మోడల్ స్కూల్, కళాశాల సీనియర్ ఎంపీసీలో జి.మనస్విని 963/1000 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలవగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ ఎంపీసీలో వి.నారాయణ ఆచారి 960/1000, డి.మౌనిక 960/ 1000 సాధించి, ద్వితీయ స్థానంలో నిలిచారు.

మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: మద్యపానం సేవించడం వల్ల ఆరోగ్యానికి హానికరమే కాకుండా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయని, పిల్లల భవిష్యత్తు నాశనమ వుతుందని ప్రొహిజన్ ఎక్సైజ్ అధికారి కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, రవి కుమార్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గత వారం రోజుల నుండి లారీ కార్మికులకు,ఆటో కార్మికులకు, ట్రాక్టర్ వాహనదారులకు మద్యపానం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించ మన్నారు. ముఖ్యంగా శనివారం స్థానిక ఎస్పివై ఆగ్రో కంపెనీ కార్మికులతో మద్యపానం వాటి వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై సదస్సు జరిగిందన్నారు. సదస్సులు ప్రతినెల రెండవ శనివారం మద్యం సేవించుట వలన కలిగే అనారోగ్య సమస్యలు గురించి వివరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సదస్సుకు ఎస్పీవై ఆగ్రో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలోఎక్సైజ్ సిబ్బంది, ఆగ్రో సిబ్బంది పాల్గొన్నారు.

సాంప్రదాయ బద్ధంగా అక్కమహాదేవి జయంతి

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైలం మహా క్షేత్రంలో చైత్ర పౌర్ణమి పుష్కరించుకొని అక్క మహాదేవి జయంతి ఉత్సవాన్ని ఆలయ అధికారులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి వారి పరమ భక్తుల్లో ఒకరైన శివశరణి అక్క మహాదేవి 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాల శివశరణలుగా ప్రసిద్ధి పొందిన మహా భక్తుల్లో అక్కమహాదేవి ఒకరు స్వామి వారిపై ఎన్నో ప్రవచనాలు సంస్కృత, కన్నడ భాషల్లో రచించి స్వామివారిలో ఐక్యం కావాలనే చిరకాల వాంఛతో అక్కమహాదేవి చివరి రోజుల్లో అక్కమహాదేవి గృహల్లో కదలి వనంలో తపస్సు చేసి సిద్ధి పొందిందని పురాణాలు చెబుతున్నాయి. ప్రతినిత్యం అక్కా మహాదేవికి ప్రత్యేక పూజలు అక్క మహాదేవి జయంతిని పురస్కరించుకొని పురస్క రించుకుని విశేష పూజలు అభిషేకాలు అర్చనాలను సాంప్రదాయపద్ధంగా అర్చక స్వాములు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శనివారం జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాధ రెడ్డి, యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంద్యాలలో పలువురు వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలందిస్తున్నారని తెలిపారు. దివ్యాంగు లకు, వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం, వాయుసేన, నేవీలలో పని చేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను నివారించవచ్చన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని అన్నారు. డాక్టర్ వెంకటస్వామి దాదాపు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను (ఈఈజి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరం నిర్వహణలో బాలజీ నర్సింగ్ హోమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం తెలిపారు. ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం పట్టణం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి: క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని కొత్తపల్లి సిఎస్ఐ సంఘం పాస్టెట్ చైర్మన్ రెవ.బి.భరత్ దివాకర్ బాబు, టిడిపి క్లస్టర్ కోఆర్డినేటర్ లింగ స్వామి గౌడ్ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ తెలిపారు. శనివారం మండలంలోని శివపురం గ్రామంలో దళిత కాలనీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడలు ఆడడం వల్ల చదువులో రాణించేందుకు దోహదపడతాయన్నారు. శివపురం గ్రామంలో ఈస్టర్ పండగ సందర్భంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగార్జున దళిత కాలనీ పెద్దలు, ఏసన్న, వెంకటేశులు, విజయ్ కుమార్, యువకులు ప్రవీణ్, రాజేష్, సురేష్, ఓబులేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని శ్రీవాణి స్కూల్ సమీపంలోని నాగేష్ కాంప్లెక్స్‌లో ఆదివారం ఉదయం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కండే శ్యామ్ సుందర్లాల్, ఆయుష్ యోగ సేవా సమితి డైరెక్టర్ కండే ఆనంద్ గురూజీ తెలిపారు. శిరివెళ్ల మండలంతో పాటు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కంటి వ్యాధులకు సంబంధించిన ప్రజలందరూ వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు. ఉదయానందా హాస్పిటల్ కంటి వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల కార్పొరేట్ వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు ఒక వరం లాంటివన్నారు. ఈ నేపథ్యంలో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కండే శ్యామ్ సుందర్ లాల్, మరియు ఖండే ఆనంద్ గురూజీలు పిలుపునిచ్చారు.

ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర : బేతంచర్ల : మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ గోరుమాను కొండ విద్యార్థులు 2025 మార్చి ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపల్ టి.మర్యా దాస్ తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని టి.శ్రావణి 961 మార్కులతో ఎంపీసీ గ్రూప్ నుంచి మొదటి స్థానాన్ని సాధించారని, 954 మార్కులతో సెకండ్ ఇయర్ బైపిసి విద్యార్థి మధు సుదర్శన్ ద్వితీయ స్థానం, 938 మార్కులతో బైపిసి విద్యార్థిని సి.వైష్ణవి తృతీయ స్థానంలో మార్కులు సంపాదించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బైపిసి విద్యార్థిని వి.నిలావతి 422తో మొదటి స్థానంలో స్థానంలో నిలవగా, జి.కళ్యాణి 421 మార్కులు, 410 మార్కులతో కె.మమత తృతీయ స్థానంలో మార్కులు రాగా, జి.సంగీత అనే విద్యార్థిని సిఇసిలో 390 మార్కులతో అత్యధిక మార్కులు సంపాదించారని తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయకేతనం

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయకేతనం ఎగుర వేశారని పాఠశాల ప్రిన్సిపాల్ హేమీమ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాలలో పాఠశాల విద్యార్థులు ఎంపీసీ గ్రూపు నందు పుష్ప చరిత 970, శ్రీవాణి 938, భార్గవి చరిత 935 మార్కులు, బైపీసీలో వైష్ణవి 960, దిన కుమారి 857 మార్కులు సాధించారని అన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో భార్గవి 453, శ్యామల 443, చరిత 439, సీఈసీలో లలిత 450, రేష్మ 425 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం 83 శాతం, రెండవ సంవత్సరం 81 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

శ్రీ ఆదిత్య విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో శ్రీ ఆదిత్య కళాశాల విద్యార్థులు విజయభేరి సాధించారని కళాశాల ప్రిన్సిపల్ విజయ భాస్కర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు ఫాతిమా, దీపిక, చరణ్ సాయి, తనుశ్రీ, బైపీసీ గ్రూపు నందు సబీహ, శిరీష, సాబీదా, సాత్విక, సీఈసీ నందు విజయ దీపిక, సానియా మీర్జా ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి వైష్ణవి బాయి, షబానా, జయశ్రీ, ఎంపీసీ నందు అస్మా, సుమయ, శారద, ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఫలితాల పట్ల కళాశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఏప్రిల్ 2025

పొగాకు రైతులను ఆదుకోవాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: పొగాకు రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామ చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు సాగు చేసిన రైతుల తో కలిసి స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకును సాగు చేసేందుకు జిపిఐ కంపెనీకి చెందిన ఏజెంట్లు రైతులకు మా కంపెనీకి చెందిన పొగాకు పంట ను సాగు చేసినట్లయితే మంచి దిగుబడి వస్తుందని మంచి దిగుబడి సాధిస్తే 1 క్వింటం పొగాకు రూ.15 వేల గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రగల్భాలు పలికారని, వారి మాయమాటలు నమ్మి రైతులు పొగాకు పంట దిగుబడి సాధించాక పంటను కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. జిపిఐ సంస్థ రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటానికి రూ.15 వేల చొప్పున గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయాలని, లేనియెడల ఒక ఎకరానికి 70 వేల నుండి లక్ష రూపాయలు వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేసిన పొగాకును మూడు రోజులలోపు కొనుగోలు చేయకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు సాగు చేసిన రైతులతో కలిసి బహిరంగంగా పొగాకును దహనం చేస్తామని హెచ్చరిం చారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు కారన్న, పెద్ద ఈరన్న, సిద్ధ లింగప్ప, ఓబులేసు, పెద్ద ముని,నెట్టికంటయ్య, పెద్దయ్య, మద్దిలేటి, లక్ష్మన్న, జగదీష్, రవి, వైసీపీ రైతు సంఘం నాయకులు బనగాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని వక్ఫ్ బోర్డ్ జేఏసీ కన్వీనర్ సయ్యద్ జాకిర్ అహ్మద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప,జిల్లా కార్య వర్గ సభ్యులు కె.జగన్నాథంలు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ, ఇన్సాఫ్ కమిటీల ఆధ్వర్యం లో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి లివక్ఫ్ బోర్డ్ జేఏసీ కన్వీనర్ సయ్యద్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక దేశంలో ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, అణగారిన వర్గాలపై ఉక్కు పాదం మోపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే మొన్నటికి మొన్న పార్లమెంట్ ఉభయసభల్లో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టి, ఆ బిల్లును ఆమోదించేలా వివిధ పార్టీల ఎంపీల మద్దతుతో కార్యరూపం దాల్చే నిరంకుశత్వ చర్యలకు నరేంద్ర మోడీ ఒడిగట్టారని విమర్శించారు. దేశంలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులను అన్నింటిని ప్రైవేట్,కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. భారత రాజ్యాంగంలో మతపరమైన,ఆస్తులను భూములను వాటికి చట్టబద్ధత కల్పిస్తూ, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వా లదేనని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ ఏమాత్రం ఆ నియమాలను పాటించ కుండా వాటిని ఉల్లంఘిస్తూ, భారత రాజ్యాంగానికి తోట్లు పొడుస్తున్నాడని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథలు లు మాట్లాడుతూ విభిన్న మతాల కలయికకు ప్రతీకగా దేశముంటే, అదేవిధంగా భారత రాజ్యాంగంలో అతిపెద్ద లౌకిక రాజ్యమని రాసుకున్నప్పటికీ కూడా వాటిని ఏమాత్రం కూడా అమలు చేయకుండా, లౌకిక రాజ్య ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా నరేంద్ర మోడీ అడుగులు ఉన్నాయని వారు అన్నారు. దేశంలో మత విశ్వాసాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు కుమార్, ఈశ్వర్, నాగరాజు, ఇన్సాఫ్ నాయకులు అన్వర్ బాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, సహాయ కార్యదర్శులు అఖిల్, కళాకార్, సీపీఐ నాయకులు ఆశా బేగం, నాగేశ్వరమ్మ, సయ్యద్, రసూల్, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

14న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఏప్రిల్ 14న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికకార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఆస్తి పన్ను రూ.5.5 కోట్లు వసూళ్లు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నూతన ఆర్థిక సంవత్సర ఆరంభ నెల ఏప్రిల్‌లో ఇప్పటికి ఆస్తి పన్నులు రూ.5.5 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్నరాముడు తెలిపారు. శనివారం ఆయన పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్తి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వడ్డీ రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 5శాతం రాయితీ కల్పిస్తుం దన్నారు. ఏప్రిల్ 30 తేదీ వరకే ఈ అవకాశం ఉంటుందని, సెలవు దినాల్లో సైతం ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు పన్నులు చెల్లించవచ్చని, పన్నుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని మేనేజర్ అన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామక్రిష్ణ, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవర ణంలో ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలి వేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుంది. చలివేంద్రంలో చల్లని తాగునీరు లభిస్తుండడంతో పనులపై పెద్దకడబూరుకు వచ్చే ప్రయాణి కులకే కాకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు చలి వేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంది. వేసవిలో ఎండ తాపానికి ప్రయాణికుల, విద్యార్థుల దాహార్తిని తీర్చుతున్నందుకు సంతోషంగా ఉందని నిర్వాహకులు నాగరాజు, సతీష్, రఘు తెలిపారు.

హనుమాన్ విజయ శోభ యాత్ర ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: దేశాన్ని పాలించే పార్లమెంట్ సైతం జై శ్రీరామ్ అనే నినాదంతోనే ప్రారంభమవుతుందని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించు కుని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నగరంలోని జమ్మిచెట్టు సమీపంలో ఉన్న లాలితాపీఠం నుంచి ప్రారంభమైన వీర హనుమాన్ విజయ శోభ యాత్ర ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి హనుమాన్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులు ఏ శుభకార్యం తల పెట్టిన జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ ప్రారంభిస్తారన్నారు. ఇక కర్నూలు నగరం మత సామరస్యానికి ప్రతీక అన్న ఎంపి ఇక్కడ అన్ని పండుగలు అందరూ కలిసి మెలసి చేసుకుంటారని తెలిపారు. విశ్వహిందూ పరిష్యత్, భజరంగ్‌దళ్, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - తుగ్గలి: టీడీపీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదం సంభవించిన, ప్రమాద వశాత్తు మరణించిన కుటుంబాలకు నిబంధ నల మేరకు ఇన్సూరెన్స్ ద్వారా ఆ కుటుంబాలను ఆదుకోవడం కొరకే ఈ సభ్యత్వ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని టీడీపీ నాయకుడు రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రామా పురం గ్రామంలో ఎమ్మెల్యే శ్యాం కుమార్ ఆదేశాల మేరకు రాజ శేఖర్, ఎం.నగన్న, తలారి నాయుడు, పత్తికొండ సురేష్‌లు టీడీపీ సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్క టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. టీడీపీ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే దిశలో ఎమ్మెల్యే శ్యాం కుమార్ ముందుంటారన్నారు. మదిరి గులెప్ప, గంపల నారా యణ స్వామి, నాగరాజు, మద్దికెర నారాయణ స్వామిలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లాలో బిర్లా గేటు నందు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిషన్లకు కక్కుర్తి పడి కార్పొరేట్ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కలిసిపోయి అవినీతి పాల్పడుతున్న జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌ను తన పదవి నుంచి తీసివేయాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఇంటికి వెళ్లి హాస్పటల్ యాజమాన్యం వారు డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా తామే మీకు అందజేస్తామని తెలిపారు. తక్షణమే ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌ను తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని, లేనిపక్షంలో కలిసి వచ్చే విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.

సుంకులా పరమేశ్వరి రథోత్సవం రమణీయం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కె.నాగలాపురంలో శ్రీ సుంకులా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవం శనివారం రమణీయంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు సుంకులా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుంకులా పరమేశ్వరి బ్రహ్మోత్సవాలో భాగంగా ప్రధాన ఘట్టమైన ప్రారంభ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలయ నిర్మాణ దాతలు రాజ్ కుమార్, లత పాల్గొన్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం కార్యక్రమంలో భాగంగా కె.నాగలాపురం ఎస్సై ఆశలతా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జె.సురేష్, సర్పంచ్ కె.నయోమి, టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, మద్దిలేటి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లా 11వ స్థానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరిగాయి. కర్నూలు జిల్లాలో, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 18093 మందికి గాను 14967 మంది విద్యార్థులు పాస్ అయ్యి 83శాతం ఉతర్గతతో రాష్ట్ర స్తాయిలో జిల్లా 11వ స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరం విద్యార్థులు 20,427 మంది గాను 14860 మంది పాస్ అయ్యి 73శాతం ఉతేర్ణతతో రాష్ట్ర స్థాయిలో కర్నూల్ జిల్లా 8వ స్థానంలో నిలిచినది. మొదటి సంవత్సరం విద్యార్థులలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో, మంత్రాలయం 72 మందికిగాను 63 మంది పాసై 85.5శాతంతో మొదటి స్థానంలోనూ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, ఆస్పరి, ఫస్ట్ ఇయర్ సెకండ్ ప్లేస్ 99 కి 498 37 మంది 75.5శాతం ఫస్టియర్ థర్డ్ ప్లేస్ ఎమ్మిగనూరు గర్ల్స్ కాలేజీ రెండు 96కి రెండు పదకొండు మందితో 71.28 శాతంతో నిలిచింది గోనెగండ్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో 108 మంది గాను పదిమంది పాసై 9.26శాతంతో చివరిగా నిలిచింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంత్రాల యంలో 75 మందికి కాను 65 మంది పాస్ అయ్యి 86.67 శాతంతో మొదటి స్థానంలో నిలిచినది. గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆస్పరి సెకండ్ ఇయర్ విద్యార్తులు 67 మందికి కాను 58 మంది పాసయ్యి 86.57 శాతంతో రెండవ స్థానంలో నిలిచినది. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, నాగులదిన్నె సెకండ్ ఇయర్ విద్యార్తులు 56 మందికి గాను 48 మంది పాసై 85.71 శాతంతో మూడవ స్తానంలో నిలిచినది. గవర్నమెంట్ జూనియర్ కళాశాల, గోనెగండ్ల మొత్తం 88 మందికి గాను 16 మంది పాసై, 18 శాతంగా చివరి స్థానంలో నిలిచినది.

మరిన్ని వార్తలు E-PAPERలో

వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని ధర్నా: సీపీఐ

విశాలాంధ్ర - ఎమ్మిగ నూరు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాం గాన్ని తుంగలో తొక్కి ఆర్టికల్ 25, 26 ఉల్లంఘిస్తూ బిజెపి ప్రభుత్వం ఆగ మేఘాల మీద ఆమోదించిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, మంత్రాలయం సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, పట్టణ సహాయ సమీముల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మైనారిటీ సామాజిక వర్గంపై విషం చిమ్ముతో వారి హక్కులను కాలరాస్తూ, మతద్వేషాలతో వ్యవహరిస్తుందని వారు తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దుకు దేశంలోనే మైనారిటీలు మరియు ప్రజాస్వామ్య, లౌకికవాదులు పెద్ద ఎత్తున పోరాటాల కొనసాగించాలని వారు తెలిపారు. సిపిఐ నాయకులు దాదావలి, మాలిక్, వీరేష్, తిమ్మ గురుడు, కాజా, విజయేంద్ర, ఎల్లప్ప, ఇస్మాయిల్, ఖాదర్, అజారుద్దీన్, నరసింహులు, నాగరాజు, నరసప్ప, పెద్దయ్య, విష్ణు, విజయ్, గోపాల్, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండ్లను వదలని కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - ఎమ్మిగ నూరు: కూటమి ప్రభుత్వం అధికా రంలో వచ్చిన తర్వాత ప్రజలపై భారాలపై భారాలు వేస్తుందని, చివరకు తోపుడు బండ్లను సైతం వదలడం లేదని వీధి విక్రయదారుల సంఘం నాయకులు . శనివారం వీధి విక్రయదారుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో తోపుడు బండ్లకు అధికంగా జకాత్ వసూలు చేస్తున్నారని, తక్షణమే తగ్గించాలని కోరుతూ తోపుడు బండ్ల వారిని కలుపుకుని సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించారు. విక్రయదారుల సంఘం పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు శేఖర్, పెద్దయ్య, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మ గురుడు ఏఐటీ యూసీ పట్టణ కార్యదర్శి విజేంద్రలు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తోపుడుబండ్లకు జకాత్ రూ.20 వసూలు చేసే వాళ్ళని, కాలి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతలు జకాత్ వేలంపాటను దక్కించుకున్న తర్వాత తోపుడుబండ్లకు రూ.30 వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ప్రజలపై ఎటువంటి భారాలు వేయమని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు, పాల ధరలు, నిత్యవసర ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని తెలిపారు. విక్రదారుల సంఘం నాయకులు శేఖర్, విజయ్, ఇసాక్, రవి, శారద, రమేష్, వీరేష్, రమేష్, పరమేష్, సురేష్ పాల్గొన్నారు

16న వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో పృథ్వి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 16న పర్యావరణ పరిరక్షణ లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించ నున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ ఉదయం 11 గంటలకు వ్యాసరచన పోటీలను నిర్వహించబడతాయని 4 నుంచి 10 సంవత్సరాల్లోపు వారిని సబ్ జూనియర్స్, 11 నుంచి 15 ఏళ్లలోపు వారిని జూనియర్స్, 15 ఏళ్లు పైబడిన వారిని సీనియర్స్ పరిణింపబడ తారని, ప్రతి విభాగం నుంచి ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమ తులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లను వెంకటరమణ కాలనీ మొదటి లైన్లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని లేదా 93968 61308 నెంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.

టౌన్ మోడల్ కళాశాలలో ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: టౌన్ మోడల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను అభినందించిన ఆర్ఐఓ గురువయ్య శెట్టి, జిల్లా విద్యాశాఖ ఉప అధికారి పరమేశ్వర్ రెడ్డి, టౌన్ మోడల్ ప్రిన్సిపల్ సుంకన్న శనివారం టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఎంపీసీ పావని 986, పి.లలితా రాణి 977, కె.జోష్న 970, బైపీసీ డి.నందిని 980, టి.రేణు విజయ 978, వి.తేజేశ్వరి 958 కళ్యాణి 901 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అని వారు తెలిపారు.

పేరు మార్చబడినది

కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామం కాటసాని నగర్, ఇహెచ్ఎస్‌డిపి కాలనీలో నివాసముంటున్న తేర్నేకల్లు బబ్లు తేర్నేకల్లు అను అతని పేరు దూదేకుల బాబు బాష తండ్రి దూదేకుల సిద్దయ్య అని మార్చబడినది. ప్రస్తుతం అతని పేరు దూదేకుల బాబు బాష.

దూదేకుల బాబు బాష
తండ్రి డి.సిద్దయ్య,
ఫ్లాట్ నెంబర్ 2,
కాటసాని నగర్,
సెల్ నెం: 9703534094

నెల చివరి వరకు నీళ్లు వదలాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఎల్ఎల్సి ఆయకట్టుకు ఈనెల చివరి వరకు నీళ్లు వదలాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. శనివారం 104 బసాపురం గ్రామం లో ఎల్ఎల్సి కెనాల్ నీటి ప్రవాహాన్ని గ్రామ శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు పరిశీలించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు మాట్లాడుతూ ఆయకట్టు కింద సాగుచేసిన రైతులు వరి పంట 15 రోజుల్లో కోతకు వస్తుందని అధికారులు గమనించాలన్నారు. ఎల్ఎల్సీ కెనల్‌కు సాగునీరు వదలక పోతే రైతులు తీవ్రస్థాయిలో నష్టానికి గురయ్యే పరిస్థితులు కనిపిస్తాయ న్నారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి చేతికొచ్చిన పంట అందకపోతే రైతులు వ్యవసాయానికి ముగుచూపక వలసలు వెళ్లే పరిస్థితులు కనిపిస్తాయి అన్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతులను సేఫ్ చేసే పరిస్థితిలో పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు మృతి

విశాలాంధ్ర-గూడూరు: పోలీస్ స్టేషన్ పరిధిలోని రేమట గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మన్న (39) అప్పుల బాధ తాళలేక మూడు రోజులు కిందట పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున కోలుకోలేక మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యుల విరాల ప్రకారం కర్నూలు మండలం రేమట గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మన్న 3.80 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తు న్నాడు. గత మూడు ఏళ్లుగా పంటలు సక్రమంగా రాక పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించక పోవడంతో బారిగా అప్పులు పెరిగి పోయాయి. సాగుకు చేసిన అప్పులు కట్టలేనేమోనని మనస్థాపన చెంది ఈ నెల 9న పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించి లక్ష్మన్నను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున కోల్పోలేక మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు గూడూరు ఎస్సై ఎస్.తిమ్మయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఏఐవైఎఫ్ జాతీయ మహా సభలను జయప్రదం చేయా లని ఏఐవైఎఫ్ నాయకులు కర పత్రాలను విడుదల చేశారు. శనివారం ఏఐవైఎఫ్ కార్యాల యంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బాసాపురం లింగ ప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి అధికా రంలోకి వచ్చాక మెగా డీఎస్సీ మీద సంతకం పెట్టి ఇప్పటివరకు రిలీజ్ చేయక పోవడం సరైన ధోరణి కాదన్నారు. మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టి ఉపా ధ్యాయ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఎన్డీఏ ప్రభుత్వంపై ఉంద న్నారు. పట్టణ కార్యదర్శి గోరుకల్లు అంజిత్ గౌడ్, కోశాధికారి రమేష్, సహాయ కార్య దర్శి లింగప్ప, వర శివప్రసాద్, పట్టణ కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

ఎల్లెల్సీలో జలకాలాడుతున్న యువకులు

విశాలాంధ-హెరాళగుంద: మండలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. భానుడు మధ్యాహ్నం భగభగమండడంతో ఎండవేడి కోసం యువకులు ఎల్ ఎల్ సి కాలువలో జలకాలాడుతున్నారు. మంచినీటి ట్యాంక్ వద్ద పడే నీటితో జలకళలాడుతూ సేద తీరు తున్నారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున టిడిపి నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు వాల్మీకి సర్కిల్ వద్ద స్వచ్ఛందంగా ప్రజల కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీటిని అందిస్తున్నారు. ఎండ వేడి నుండి ఉపశమనం పొందడానికి ప్రజలు ఏసీలు, ఎయిర్ కూలర్లు వేసుకొని చల్లబడుతున్నారు. ప్రజలు చల్లని మట్టి కుండలు నీటిని త్రాగుతూ వేసవి ఎండలను తట్టుకుంటున్నారు. బస్టాండులో డ్రింక్ షాప్‌లు, తాటి పండు, కొబ్బరి బోండాలు, ఐస్ క్రీమ్ పార్లర్‌ల వద్ద ప్రజలు కొనుగోలు కోసం అధిక సంఖ్యలో కనబడుతున్నారు. బస్టాండులో చలివేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చలివేంద్రం ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఎల్ఎల్సి దిగువ కాలువలో యువకులు కేరింతల కొడుతూ ఈదుతున్నారు. పశువుల దాహం తీర్చడానికి నీటితొటిలను ఏర్పాటు చేయాలని పశువుల యజమానులు అధికారులను కోరారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని అపవిత్రం చేసిన భూమన : టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైసీపీ అధికారంలో ఉండగా అన్యమతస్తుడైన భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్లుగా పదవిని పొందిన వైవి సుబ్బారెడ్డిలు తిరు మల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదంలో కల్తీకి పాల్పడిన వ్యక్తి ఒకటో, రెండో గోవులు మరణిస్తే వాటికి కారణం టీడీపీ అని వైసీపీ నాయ కులు తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమని టీడీపీ నాయకులు విమర్శించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, వై.నాగేశ్వర రావు యాదవ్ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. భూమన తెన్యమతస్తుడని జగన్ రాసిపంపిన తప్పుడు స్క్రిప్టు చదివి టిడిపి వారిపై నిందలు వేస్తున్నారనీ ఆరోపించారు. గతంలో 151 సీట్లతో ప్రజలు గెలిపించి అధికారాన్ని అప్పగిస్తే ప్రజాకంటక పాలననందించడం వలన గత ఎన్నికల్లో కేవలం రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ప్రజలు తిరస్కరించినా సిగ్గూ, ఎగ్గు లేకుండా ఏ పనిలేక తెలుగుదేశంపార్టీపై తప్పుడు ప్రచారానికి పూనుకుంటున్నారన్నారు. అదివారం జిల్లా పరిషత్ హాలులో రెండవ సారి ఎమ్మెల్సీగా ఎన్నికలైన బీటీ నాయుడుకు సన్మాణం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధుల టీడీపీ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మాజీ శాసన సభ్యులు, మాజీ ఎమ్మెల్సీలు, నియోజక వర్గముల పార్టీ ఇన్చార్జీలు, వివిధ రాష్ట్రస్థాయి కార్పోరేషన్ల చైర్మన్లు, హాజరుకానున్నారు. టీడీపీకి చెందిన రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, ప్రభుత్వరంగ సంస్థల సభ్యులు, పార్టీ అనుభంధ కమిటీలకు చెందిన నాయకులు, మండల, పట్టణ, నగర కమిటీల నాయకులు, గ్రామ కమిటీల నాయ కులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసి నదిగా విజ్ఞప్తిచేయడం జరిగినది. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.నాగేంద్ర కుమార్, జె.పుల్లయ్య, అమడగుంట్ల వెంకటేశ్వర్లు, ఎల్.వి.ప్రసాద్, బేత కృష్ణ, ఎస్.షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వాక్యాలు సరికాదు

విశాలాంధ్ర - ఆస్పరి: ఆలూరు ఎమ్మెల్యే బూసినేని విరుపాక్షిపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి అనుచిత వాక్యాలు చేయడం సరి కాదని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడిసె మహానంది అన్నారు. శనివారం ఆస్పరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ కర్నూలులో జరిగిన డిఆర్సి సమావేశంలో ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినేని విరిపాక్షి నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యపై డిఆర్సి సమావేశంలో కలెక్టర్, జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న సందర్భంలో కూటమి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని ఉద్దేశించి ఐదు సంవత్సరాలు కాలంలో మీ ప్రభుత్వం ఏం పీకింది అని అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు కల బొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టి పది నెలలు గడిచినప్పటికీ ఏ పథకం అమలు చేయకపోవడం విచారకర మన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి వారి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి విద్యావేత్త పారిశ్రామికవేత్త మేధావి అంలాంటి వ్యక్తి ఇలాంటి చౌకుబారుల మాటలు మాట్లాడితే వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఊరుకోబోరని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలరాజు, మల్లేష్, టి. వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ద్రోహి నరేంద్ర మోడీ : సీపీఐ

విశాలాంధ్ర - ఆదోని: మైనార్టీలకు ముప్పుగా భావించే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మైనార్టీల ద్రోహి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఈఐ వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అన్నా రు. శనివారం కోట్ల సర్కిల్లో సిపిఐ మండల కార్య దర్శి కల్లుబాయి రాజు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు కేవలం ముస్లింలకే కాకుండా క్రిస్టి యన్ మతస్తుల వారికి రాబోయే రోజులలో ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. మైనార్టీ సంఘం నాయకులు షేక్షావలి, మెకానిక్ వలి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారా యణ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొత్తూరు గంగన్న మాజీ సర్పంచ్ హను మంతు రైతు సంఘం జిల్లా నాయకులు మదిరి ఎల్లప్ప ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజిత్ గౌడ్, బస్తాపురం లింగప్ప పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-ఉర్వకల్లు : వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని శకునాల గ్రామంలో శని వారం చోటు చేసు కుంది. ఎస్సై సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన శీలం చిన్నరాజు రాజు మద్యానికి బానిసై పనులు చేయ కుండా ఉండడం వలన శీలం చిన్న రాజు భార్య శీలం మాధవి 45) జీవితంపై విరక్తి చెంది ఇంట్లో చీరతో ఫ్యాన్ గుర్తు వేసుకు న్నది. గమనించిన చుట్టుపక్కల వారు ఉరకలకు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించిందని మృతురాలు తల్లి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు మృతురాలికి ముగ్గురు సంతానం.

మానవత్వం చాటుకున్న గౌరు చరిత రెడ్డి: మండల పరిధి లోని కాల్వబుగ్గ, కొమ్మచెరువు సర్కిల్ జాతీయ రహదారి పై రెండు బైకులు డీ కొని మహిళ,యువకుడు ప్రమాదంలో గాయపడడంతో అంబులెన్స్‌ని పిలిపించి దగ్గర ఉండి చికిత్స కోసం హాస్పిటల్‌కి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పంపి మానవత్వాన్ని చాటుకున్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఏప్రిల్ 2025

కర్నూలుకు వారాంతపు సమ్మర్ ప్రత్యేక రైలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల మీదుగా విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు వారంతపు సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ ఏప్రిల్, మే నెలలో మొత్తం 7 ట్రిప్పులు నడువనున్నట్లు నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నంద్యాల జిల్లా డోన్, నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా ఏప్రిల్, మే నెలలో వారంతపు స్పెషల్ సమ్మర్ రైలు నెంబరు 08545 విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు నంద్యాల మీదుగా ఏప్రిల్ నెలలో 15వ తేదీ నుండి మే 27 వరకు నడువనున్నట్లు, ప్రతి మంగళవారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు ఉదయం 6:25 గంటలకు చేరుకొని కర్నూలుకు ఉదయం 9:35 గంటలకు చేరుతాయని, మరుసటి రోజు 16 ఏప్రిల్ నుండి 28 మే నెల వరకు సమ్మర్ స్పెషల్ రైలు తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 08546 కర్నూలు నుండి విశాఖకు ప్రతి బుధవారం బయలుదేరి కర్నూలు నుండి విశాఖకు సాయంత్రం 4:10 గంటలకు బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:55 గంటలకు చేరి మళ్ళీ రాత్రి 7:00కు విశాఖకు బయలు దేరునని, ఈ రైలు ట్రెయిన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి రైల్వే అధికారులు ఈ రూట్లో ప్రయాణికుల కోసం నడుపుతారని, ఈ సౌకర్యం కలిపించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల వాసులు ఈ సమ్మర్ స్పెషల్ రైలుని ఉపయోగింగించాలని ఆమె కోరారు.

నారాయణ విద్యాసంస్థలు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాలలో కర్నూలు నారాయణ విద్యా సంస్థలు ఎంపీసీ మరియు బైపిసినందు మంచి ఫలితా లను కైవసం చేసుకున్నాయని కర్నూలు నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం కొనియాడింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అభినందిచారు. తమ విద్యా సంస్థల ఫలితాలను ఈ విధంగా వివరించారు. రెండో సంవత్సరం ఎంపీసీ నందు షేక్, జోహా 990 మార్కులు, బి.గోపినాథ్ 990 మార్కులు, పి.హరిణి 989 మార్కులు, బి.స్పందన 989 మార్కులు, కె. చరణ్ కుమార్ 989 మార్కులు మరి ఎన్నో 990 మార్కుల పైన ఇద్దరు విద్యార్థులు, 985 మార్కుల పైన 37 మంది విద్యార్థులు, 980 మార్కుల పైన 110 మంది విద్యార్థులు, 970 మార్కుల పైన 290 మంది విద్యార్థులు, 950 మార్కుల పైన 640 మంది విద్యార్థులు, 900 మార్కుల పైన 1359 మంది విద్యార్థులు, సాధించారు. అలాగే రెండో సంవత్సరం బైపిసి నందు డి.అఖిల 989 మార్కులు, వి.దీపిక 988 మార్కులు, యు. శ్రీఅనన్య 988 మార్కులు, ఎమ్. నాజ్నీన్ ఫజల్ 988 మార్కులు మరి ఎన్నో 988 మార్కుల పైన నలుగురు విద్యార్థులు, 985 మార్కుల పైన 13 మంది విద్యార్థులు, 980 మార్కుల పైన 36 మంది విద్యార్థులు, 970 మార్కుల పైన 79 మంది విద్యార్థులు, 950 మార్కులపైన 163 మంది విద్యార్థులు, సాధించారు.జూనియర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు యన్. శివ చక్రధర్ 467 మార్కులు, ప్రణతి 466 మార్కులు, రూపా పటేల్ 466 మార్కులు మరెన్నో 466 మార్కులపైన ముగ్గురు విద్యార్థులు, 465 మార్కుల పైన23 మంది విద్యార్థులు, 460 మార్కుల పైన 229 మంది విద్యార్థులు, 450 మార్కుల పైన 628 మంది విద్యార్థులు, 440 మార్కుల పైన 939 మంది విద్యార్థులు, 400 మార్కులపైన 1824 మంది విద్యార్థులు సాధించారు. ప్రథమ జూనియర్ బైపిసి నందు యమ్. సహారా 436, జి.సరియు 436, టి.సతీష్ రెడ్డి 435, కె.అభినయ 435, మరెన్నో 436 మార్కుల పైన ఇద్దరు విద్యార్థులు, 435 మార్కుల పైన నలుగురు విద్యార్థులు, 430 మార్కుల పైన 50 మంది విద్యార్థులు, 425 మార్కుల పైన 112 మంది విద్యార్థులు, 420 మార్కుల పైన 151 మంది విద్యార్థులు, 400 మార్కుల పైన 273 మంది సాధించారు. విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరిని నారాయణ యజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల డి.జి.ఎం.టి.గోవర్ధన్ రెడ్డి, డీన్లు కె.ఆంజనేయ రెడ్డి, సి.విశ్వనాథ్ రెడ్డి, డి.వేణు గోపాల్ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు ప్రిన్సాల్స్ పి.సూర్య కుమారి, కె.హావిల సామ్రాట్, పి.సుజాత, బి.విజయ మోహన్, ఎస్.సారిక, ఎ.సుధాకర్ రెడ్డి, జి.జయరామి రెడ్డి, సి.సాంబశివా రెడ్డి, షేక్, కైరునీసాబీ, ఎ.సరిత, కె.కృష్ణ రెడ్డి, ఎం.రామ్ మోహన్ రెడ్డి, సి.సుబ్బారాయుడు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల టాపర్‌గా కేజీబీవీ విద్యార్థి నిర్మల

విశాలాంధ్ర - ఆస్పరి : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్థానిక కస్తూరిబా పాఠశాలలో బైపిసి చదువుతున్న నిర్మల 966 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. శనివారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో పుట్టుకలమర్రి సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థి పద్మావతి 944, బైపీసీ విద్యార్థులు పుష్పవతి, సునీతలు 952 మార్కులు, సీఈసీ విద్యార్థి స్వాతి 802 సాధించి టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

కేజీబీవీలో ఫస్ట్ ఇయర్ 93 శాతం, సెకండ్ ఇయర్ 82 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలి కేజీబీవీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినిలు 93 శాతం, రెండవ సంవత్సరం విద్యార్థినీలు 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.షాహీన్ తెలిపారు. శనివారం ఆమె కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో తమ కళాశాల నందు మొదటి సంవత్సరం విద్యార్థినిలు 30 మంది పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు, రెండవ సంవత్సరం 28 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా రాయగా 23 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎం.హర్షిత 432, సంకీర్తన 429, దివ్య 420 మార్కులు సాధించడం జరిగిందన్నారు. రెండవ సంవత్సరంలో భారతి 939, శివ గాయత్రి 938, సౌమ్య 930 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.షాహీన్ తెలిపారు.

చైతన్య సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని స్థానిక కార్యాలయంలో విద్యా రంగ ఆర్థిక సమస్యలపై ఈ నెల 13న కర్నూలు పట్టణంలో యుటిఎఫ్ సమావేశం వేసుకున్నారు. నిర్వహిస్తున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి డి.బాబా ఫక్రుద్దీన్ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పిఆర్సి అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను, బకాయిలను చెల్లించాలని ప్రభుత్వంను కోరారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వస్తున్నారని, కోవెలకుంట్ల లోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నబీ రసూల్, వెంకటయ్య, శేఖర్, సూర్య నారాయణ శెట్టి, అయేషా బేగం, కుసుమ కుమారి, మున్నీ, సంధ్య, నజీమ, జయరాముడు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల పద్మావతి నగర్ నందున్న న్యూక్లియర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన జెయియిలో ఉత్తమ ఫలితాలతో పాటు ఐపిఇలో కూడా సాధించిన అద్భుత ఫలితాలు తమకేంతో ఆనందం కలిగించాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పుష్ప గుచ్చాలతో అభినందించారు. ఇంతటి గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ ఫలితాలు తమ బాధ్యతను మరింత పెంచాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఎన్‌వి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మమ్మల్ని ఆదరిస్తున్న తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యాలకు న్యూక్లియస్ కాలేజీ నుంచి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో కేవీఆర్ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర - కోడుమూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక కెవిఆర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోడుమూరు కెవిఆర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగానికి చెందిన ఎం రవితేజ 981/1000 అత్యధిక మార్కులతో మొదటి స్థానం సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో ఏ ప్రియాంక 1000 మార్కులకు 978 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 436 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం శనివారం విడుదల చేసిన నేపథ్యంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 77 శాతం, ద్వితీయ సంవత్సరంలో 91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 91 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణులైనట్లు, మహాలక్ష్మి 461, లక్ష్మిదేవికి 452 మార్కులతో టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 70 మందికి గాను 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు, విశాలాక్షి ఎంపీసీలో 964 మార్కు లతో టాపర్‌గా నిలిచిందని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రంగన్న, అధ్యాపక సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 50 శాతం, ద్వితీయ సంవత్సరంలో 69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ తెలిపారు. మొదటి సంవత్సరంలో 20 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణులైనట్లు, నాగలక్ష్మి 433, సౌమ్య 424 మార్కులతో టాపర్లుగా నిలిచాం న్నారు. ద్వితీయ సంవత్సరంలో 16 మంది పరీక్షలు రాయగా 11 మంది ఉత్తీ ర్ణులైనట్లు, ఇందులో రాజేశ్వరి 888, భార్గవి 884 మార్కు లతో టాప ర్లుగా నిలిచినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - హెరాళగుంద: మండల పరిధిలోని గజ్జెహళ్లిలో శ్రీ పోతలింగేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారి రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిధ్యాల మధ్య భక్తుల డప్పు చప్పుళ్లు, బీరప్ప డోలు తోమహిళల కళాశాలతో లయబద్ధంగా సంప్రదాయంగా రథోత్సవాన్ని పురవీధుల్లో భక్తులు లాగారుఅడుగడుగునా భక్తులు మంగళహారతులతో స్వామికి నీరాజనాలు పలికారు. భక్తులు వేషధారణలు ధరించి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలు రథోత్సవం ముందు కోలాటాలు వేశారు. భక్తుల సందడితో పరిసర ప్రాంతాలతో భక్తివం వెల్లివిరియగా ఆధ్యాత్మికతతో అలరారాయి. ఎస్ఐ దిలీప్ కుమార్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రథోత్సవంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు గజ్జెహళ్లి తిమ్మారెడ్డి, మాజీ గజ్జహళ్లి నీటి సంఘం అధ్యక్షుడు గజ్జహళ్లి హనుమంతరెడ్డి, సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ, మండల ఉపాధ్యక్షురాలు మహాదేవమ్మ, రాజకీయ పార్టీ నాయకులు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని చిన్న హెూతురు గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న వెలిసిన శ్రీ శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అర్చకులు వీరభద్ర స్వామి, స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించి ఆకు పూజ, గంగపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సుంకులమ్మ అవ్వ ఆలయంలో శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి మేళతాళాలతో, గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలో పూజలు నిర్వహించి స్వామివారికి సమర్పించారు. శివ యోగి సిద్ధ రామేశ్వర స్వామి పార్వతి పరమేశ్వరులను పల్లకిలో కూర్చోబెట్టి గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి పార్వతి పరమేశ్వరులను రథోత్సవంలో కూర్చోబెట్టి జనసంధంలో రథోత్సవాన్ని స్వామి వారి ఆలయం నుండి వీరభద్ర స్వామి ఆలయం వరకు లాగి అక్కడ వీరభద్ర స్వామికి పూజలు నిర్వహించి, తిరిగి స్వామివారి ఆలయం వరకు లాగారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలూరు టిడిపి మాజీ బాధ్యులు వైకుంతం శివ ప్రసాద్ సతీమణి పారిశ్రామికవేత్త వైకుంతం జ్యోతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మంజునాథ్, సర్పంచ్ హరికృష్ణ, జే సి ఎస్ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ మౌనిక, మాజీ సర్పంచ్ వరదరాజులు నెట్టప్ప, మధు, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బనువనూరులో సుంకులమ్మ రథోత్సవం : మండల పరిధిలోనే బనువనూరు గ్రామంలో ఇంటి ఇలు వేల్పు ఐనా సుంకులమ్మ రథోత్సవం శనివారం సాయంత్రం కమనీయం రమణీయంగా సాగింది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ఆకుపూజ, కుంకుమార్చన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ ప్రభావతమ్మ, గ్రామ పెద్దలు హనుమంతు రెడ్డి, రసూల్, బాలయ్య శెట్టి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కేర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో మద్యపాన వ్యసన నివారణపై శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, కేర్ కమిటీ, అనంత ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, ఆల్కహాల్ అనామలీస్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు మాట్లాడుతూ, మద్యపాన వ్యసనం ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా, అతని కుటుంబం, సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టాలు, కుటుంబ కలహాలు, సమాజంలో అసమతుల్యతలు చోటుచేసుకుంటున్నాయి. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా మేము బాధితులకు చికిత్సతో పాటు పునరావాసం కోసం అన్ని విధాల సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రావిపాటి హనుమంతరావు మాట్లాడుతూ, మద్యపానం వల్ల వ్యక్తిగతం నుండి సామాజిక స్థాయికి వరకు అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. కుటుంబంపై భారం, ఉద్యోగ నష్టం, శారీరక - మానసిక వ్యాధులు, పిల్లలపై ప్రభావం మొదలైనవి తీవ్రంగా పెరుగుతున్నాయి. ఈ సమస్యలపై అవగాహన కల్పించడమే కాకుండా, బాధితులను పునరావాస దిశగా నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఆల్కహాల్ అనామలీస్ సంస్థ ప్రతినిధి జనార్దన్ మాట్లాడుతూ, వ్యసన గ్రస్తులకు మేము మానసిక మద్దతుతో పాటు వైద్య సహాయం, కౌన్సెలింగ్, వారి జీవన విధానంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సమాజం నుంచి సహకారం లభిస్తే తాము మరింత విస్తృతంగా సేవలందించగలమని తెలిపారు. అనంత ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు డి.రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ గౌడ్, ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ - హెరాళ గుంద: హెరాళగుంద కేజీబీవీ పాఠశాలలో రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ లో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణు లయ్యారని స్పెషల్ ఆఫీసర్ దివ్యభారతి శని వారం తెలిపారు. మొదటి, రెండో సంవత్సరం ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యాయని మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో బైపీసీ విభాగంలో 17 మంది విద్యార్థులకు విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యా రని 3 ఫెయిల్ అయ్యారని అన్నారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 71 శాతం ఉత్తీర్ణులయ్యారని కే శాంతమ్మ 440 మార్కులకు గాను 393 సాధించదని హెచ్ అనిత 280 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించింది అని, హెచ్ లక్ష్మి 275 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిందని ఉన్నారు. రెండో సంవత్సరం ఇంటర్మీడియట్లో 12 మందికి గాను 11 మంది ఉత్తీర్ణులకాగ కేవలం ఒక్కరు ఫెయిల్ అయ్యారని 92 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు స్పెషల్ ఆఫీసర్ దివ్యభారతి తెలిపారు. మొదటి స్థానంలో 854 మార్కులు సాధించిందని, ద్వితీయస్థానంలో 704 మార్కులు వచ్చాయని, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి 696 మార్కులు వచ్చాయన్నారు.

గోమారణాలపై అసత్య ప్రచారం మానుకోవాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: టీటీడీ గో మరణాల పై భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలని టీటీడీ బోర్డు నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు సభ్యులు మల్లెల రాజశేఖర్ అన్నారు శనివారం కాల్వ బుగ్గ లోని టీటీడీ కల్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అనంతరం మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణ కు చర్యలపై క్రమం తప్పకుండ సమీకశించడం జరుగుతుంది అంతే కాకుండా టీటీడీ గోవు శాలలలో 260మంది ఉద్యగులు పనిచేస్తూ గోవుల సంరక్షనకు సక్రమంగా చుసుకుంటున్నారు. టీటీడీ పట్టించుకోలేదని ప్రచారం చేయడం విడ్డురంగ ఉందన్నారు. మతవిద్వేశలు రెచ్చగొట్టేందుకుకు టీటీడీ దేవస్థానంకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం కన్వీనర్ గోవింద్ రెడ్డి, కేవీ మధు, నాగరాజు, బుసనం, కాల్వ గ్రామం టీడీపీ అధ్యక్షులు రజాక్ భాష, కాటినేని నారాయణ, వడ్డే శ్రీనివాసులు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు తర్తురు రంగనాథుడి రథోత్సవం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: తర్తురు శ్రీ లక్ష్మీ రంగనాథుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ రథోత్సవ ఉత్సవాన్ని తిలకించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు ప్రజలు భారీగా తరలిరానున్నారు. ఇప్పటికే శ్రీ లక్ష్మీ రంగనాథుని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో సాయి కుమార్ యాదవ్, ఆలయ చైర్మన్ మందడి నారాయణరెడ్డి లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంతో అలంకరించిన బ్రహ్మోత్సవహనం పై కొలువంచారు.

శ్రీ నంది జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఇంటర్ పరీక్ష ఫలి తాలను రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. నందికొట్కూరు పట్టణంలో ఉన్న శ్రీ నంది జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కాలేజీ ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ సీనియర్ విభాగం ఎంపీసీ నందు ఇంగ్లీష్ మీడియం ఎస్ఎండి అఖిల్ 1000/990 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ స్టేట్ ర్యాంక్ రావడం జరిగిందని, బైపిసి ఇంగ్లీష్ మీడియం ఎ.దీక్షిత 1000/989 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంక్ స్టేట్ ర్యాంకు రావడం జరిగిందని, సీఈసీ తెలుగు మీడియం నందు ఎస్ దివ్యలక్ష్మి 1000/922 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా రావడం జరిగిందన్నారు. జూనియర్ విభాగం నందు బైపిసి ఇంగ్లీష్ మీడియం నందు జి.రోహిణి 440 గాను 434 మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర ర్యాంకు రావడం జరిగిందన్నారు. ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం నందు ఆర్ అమృత 470/464 మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర ర్యాంకు రావడం జరిగిందని, సీఈసీ తెలుగు మీడియం నందు ఎం నికిత500 గాను458 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా రావడం జరిగిందన్నారు. ఈ అద్భుత విజయాలను సాధించిన శ్రీనంది జూనియర్ కాలేజీ విద్యార్థులు నందికొట్కూరు పట్టణం పేరును రాష్ట్ర స్థాయిలో నిలపడంతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి చైర్మన్ సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి ప్రిన్సిపల్ శ్రీకాంత్ కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

అనంత విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో అనంత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, చైర్మన్ అనంత విజయలక్ష్మి మాట్లాడుతూ ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో శివానిక రెడ్డి 959 మార్కులు, సెకండ్ ఇయర్ సిఇసి విభాగంలో శిరీష 929 మార్కులు, పూర్ణ చంద్రిక 890, గాయత్రి 884 మార్కులు, మల్లీశ్వరి 881, కళావతి 784, మౌనిక 694 మార్కులు, సుజాత 692 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వాసవి 470 మార్కులకు గాను 365 మార్కులు, రుక్సానా 364, స్వాతి 347 మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో నవీన 470 మార్కులకు గాను 350 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో పూజిత 500 మార్కులకు గాను 402 మార్కులు, శ్రీ నాగవల్లి 400 మార్కులు, వెంకటసుబ్బయ్య 320 మార్కులను సాధించారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని వారు అభినందించి సత్కరించారు.

అంబేద్కర్ జయంతికి ముస్తాబు

విశాలాంధ - హెరాళగుంద: మండల కేంద్రంలో ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం, చుట్టూ కట్టను అన్ని అంగులతో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు అన్ని అంగులతో చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ కొత్తగా సిమెంట్ సీసీని వేశారు. చుట్టూ ఎలాంటి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచారు. అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుభ్రపరిచారు. అంబేద్కర్ కట్టకు కొత్త రంగు వేయడంతో కళ కళ లాడుతుంది. అంబేద్కర్ జయంతిని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలి. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న హ్యాట శేషగిరి విజ్ఞప్తి చేశారు. గజ్జిహళ్లి, ఎల్లార్తి, వందవాగలి తదితర గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని హంగులతో ముస్తాబు చేశారు.

విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-హెరాళగుంద: జిల్లాలో అత్యంత పూర్తిగా వెనుకబడిన హెరాళగుంద ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో సిముస్కాన్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించి 96శాతం ఉత్తీర్ణత సాధించింది. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు వెయ్యి మార్కులకు గాను 961 మార్కులు సాధించి ఇద్దరు అమ్మాయిలు కాలేజ్ టాపర్‌గా నిలిచినందుకు ప్రిన్సిపాల్ కె.ప్రవీణ, అధ్యాపక బృందం, కాలేజ్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.

అంబేద్కర్ జయంతిన క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - ఆదోని రూరల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని జై భీమ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం మున్సిపల్ మైదానంలో టూ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. నైట్ ఆర్ప్ లెవెన్ జట్టు 72 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది బెస్ట్ లెవన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 71 పరుగులు చేసింది తరువాత బ్యాటింగ్ చేసిన రెండు చెట్ల మధ్య మధ్య పోటీ హెూరాహెూరిగా సాగింది. ఎలాంటి గొడవలకు పోకుండగా గేమ్స్ ఆడాలని, నేటి ఓటమి రేపటి విజయానికి నాంది అని ప్రతి ఒక్కరు గేమ్స్ ఆడాలని శ్రీ రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్ నాయకులు ఆంజనేయులు, జైభీమ్ సాయిరామ్, ఆర్గనైజర్లు ఎంఎండి ఆసిన్ బాష, సహారా బాలస్వామి, గిడ్డయ్య, వైపి కృష్ణమోహన్, రంగస్వామి, టీఎస్ వీరేష్, హనుమంతు, ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర కళాశాలల ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర మరియు శ్రీకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో పాటు జిల్లాస్థాయి ప్రథమ స్థానమును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు రాష్ట్రస్థాయి లో ర్యాంకులు సాధించడమే కాక జిల్లా స్థాయిలో రవీంద్ర జూనియర్ కళాశాలను ప్రథమ స్థానంలో నిలిపిన కె.రాజేశ్వరి (992 మార్కులు)ని ప్రత్యేకంగా అభినందించారు. మనము అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని మన ఫలితాలు ఎవరికీ పోటీ కావని, మనకు మనమే గట్టి పోటీ ఇస్తూ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన బాలికల జూనియర్ కళాశాలలుగా రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలు నిలిచాయని పుల్లయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర - హెరాళగుంద: హనుమాన్ శోభాయాత్ర వైభవంగా శనివారం జరిగింది. బాలాంజనేయ స్వామి ఆలయం నుండి భక్తులు, ప్రజలు మేళ తాళాలతో, బీరప్ప డోల్లతో, పురవీధుల్లో భారీ ఊరేగింపు చేశారు. గురవయ్యల ఆటలు భక్తులకు ఎంతో ఆకట్టుకున్నయి. భక్తులు వీర హనుమాన్‌కి జై, జై భజరంగబలి అంటూ నినాదాలు ఇచ్చారు. శోభాయాత్రలో నందికోలోతో భక్తులు నృత్యం చేశారు. చత్రపతి శివాజీ విగ్రహాన్ని ట్రాక్టర్లు కూర్చోబెట్టి ఊరేగించారు. శోభాయాత్రలో డిఎస్పి వెంకట్రామయ్య, సీఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ 120 మందితో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. శోభయాత్రలో విహెచ్పి, బజరంగ్దళ్, బిజెపి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.